# 'ప్చ్......'

రచన :
శ్రీ బి. వి డి. ప్రసాదరావు.

(గత సంచిక తరువాయి)

ఓ రోజున సమయం చిక్కించుకొని, నేనే అడిగాను.

'చూడు, విద్యావతిగారూ! మీరిక్కడ ఒంటరిగా వుంటున్నారని తెలిసింది'

నా కద్దుపడి, 'వ్వాట్! ఎవరన్నారు?' అంది, గమ్మత్తుగా నాకేసి చూస్తూ.

'ఇంతవరకు మన మధ్య సాగే సంభాషణల ద్వారా నేనలా గ్రహించాను'.

'రాంగ్ ఇద్దరం వుంటున్నాం'.

'ఎవరెవరు?' సన్నగా జర్క్ ఇచ్చించి నా గొంతుక ఎందుకో?

విద్యావతి చెప్పింది. 'నేను బాబు'

షాక్ తిన్నాను. వెంటనే నోట మాటరాలేదు?!

'మీ వారు?!' తేరుకొని అడిగాను.

'లేరు'

'అంటే?!'

విద్యావతి తన కథను చాలావరకు కుదించి చెప్పింది. అతిశయమైన నా వత్తిడి వలన

అరె_

విద్యావతి ఎంతో విచారాన్ని గుండెల్లో దాచుకుంటుంది ఎలా?! ఎంతగా మోసుపోయిందో?

పాపం_

విద్యావతి ఉద్యోగరీత్యా బొబ్బిలిలో వుంటున్నప్పుడు, తన పొరిగింటతన్ని నమ్మి, మోసపోయిందట... అతని వలన ఓ బిడ్డకు తల్లి అయిందట.

'అతను మోసం చేస్తే ఎలా వూరుకున్నారు?' ఆవేశంగా అడిగాను.

'మరేం చెయ్యను నేను గర్భవతినని తెలిసిన కొన్ని నిమిషాల్లోనే ఎటో పోయాడు అటువంటి పిరికివాడు నా దృష్టిలో_తో నేనేం సుఖపడగలను? చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోడమంటే నాకు వొళ్ళు మంట సో, చేసిన పొరపాటుకు వచ్చిన ఫలితాన్ననుభవిస్తున్నాను, జాలీగా' లో గొంతులో చెప్పింది విద్యావతి, ఎటో చూస్తూ.

ఓ రోజు, తనింటికి రమ్మనమంది, విద్యావతి తన బాబు పుట్టినరోజు పార్టీకని.

నేనందుకు సూటిగా ప్రశ్నించమన్నాను. 'వెళ్లాలా? వద్దా? ఎంచేతంటే. అప్పటికే మేమిద్దరం ప్రేమించేసుకుంటున్నామని విద్యావతి కోసం నేను ఆత్రం పడుతున్నానని ఇలా, ఇలా ఏవేవో అనుకుంటున్నారు, మా ఆఫీసులో.

'ఎవరికీ అందని అబ్రూట్, నీకెలా చిక్కింది?' అంటూ ఒకసారి నన్నడిగారు గిరి. అప్పుడర్థమైంది, గిరిలోని క్రోధం అతని సందేహంకు జవాబుగా నవ్వేశాను, చిన్నగా.

నేనే సంఘటనను లెక్క చెయ్యక పోయినా! విద్యావతి మాత్రం ఒకటి, రెండుసార్లు, 'చూడండీ, వాళ్ళెలా అనుకుంటున్నారో' అంది. నే నామెకా సమయాల్లో ఏమీ చెప్పక, మౌనంవహించే వాడ్ని. విద్యావతికీ ప్రవర్తన ఎలా వుందో, ఏమో, నాకూ మాత్రం 'ఏనుగ వెంట పడి కుక్క మొరిగింద' న్నట్టు వూరుకుంటే పోలా అని అనిపిస్తోంది.

ఏమైన నేను విద్యావతి ఇంటికి వెళ్ళాను, ఆమె బాబుకు ఓ 'కానుక'ను పట్టుకొని.

రెండు గదులైనా ఆమె ఇల్లు చాలా అందంగా వుంది. చూడ ముచ్చటగా వుంది సింప్లీ సూపర్బ్.

చిరునవ్వులో పలకరించి, నాకో కుర్చీ చూపించింది విద్యావతి. పార్టీకి నన్నే పిలిచిందట!_


నా కళ్ళు విద్యావతి బాబుకోసం ఆరాట పడుతున్నాయి.

'బాబేడీ?' అడిగాను.

'వస్తాడు, ఎటో వెళ్లాడు, ఇప్పుడే బహుశా, ఆట


ELLEN యెలెన్ ISI

మోటారు మరియు పంపులు
ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.



Totally Enclosed Monoblock

**Manufacturers of :-**
**3 Phase Motors Pumps, Domastic Pumps Mono Blocks**



Open Type Monoblock
For PARTICULARS

**ELLEN INDUSTRIES**
**Peelamedu, Coimbatore - 641 004.**

............... : బ్రాంచి : ...............

యెలెన్ ఇండస్ట్రీస్
7-3-177, ఘన్‌మండి, సికిందరాబాదు-3 (ఎ. పి.)


కేమో' అని చెప్పి, రెండో గదిలోకి వెళ్ళిందామె. క్షణాల్లో మళ్ళీ వచ్చింది. నా కోసం టిఫిన్ పెట్టింది, టీపాయ్ మీద.

'ఎందుకు?'

'తింటానికి' మెత్తగా నవ్వింది విద్యావతి.

నేనూ నవ్వేశాను. నా నవ్వుకా మెత్తదనం రాలేదు ఏమో! సన్నగా శబ్దం వచ్చింది.

టిఫిన్ పూర్తి చేశాను.

విద్యావతి టీ ఇచ్చింది.

ఖాళీ టీగ్లాసును క్రిందనుంచేస్తూ, 'ఇంకా బాబు రాలేదేమిటి?' అడిగాను.

'వచ్చేస్తాడు. ఈ వీధి శివార్లలో ఓ మైదానం వుంది. అక్కడ వుంటాడేమో కబురుపెడతా' అంటూ కదలబోతూన్నామెను ఆపి, 'పోనీ ఆడుకోనీయండి' అన్నాను.

విద్యావతి తన ప్రయత్నం విరమించుకుంది.

'బాబు చదువుతున్నాడా?'

'ఇంకా ఇది వాడికి మూడో పుట్టిన రోజు'

'మీ రాఫీసుకు వచ్చేస్తే, ఒక్కడే ఇంట్లో వుంటాడా?'

'పనిమనిషి వుంటుందిగా'

ఇక మౌనం గది గోడలకేసి చూస్తూ కూచున్నాను, ఆ సమయంలో_

'మీ దేవూరు?' హఠాత్తుగా అడిగాను ఎందుకో!

'బందలుప్పి ఓ పల్లెటూరు'

'మీ నాన్నగారేం చేస్తుంటారు?' ఇవన్నీ ఎందుకో? ఏమో! చిన్నప్పుడే పోయిందట. పిన్ని వుంది. ఆమె బిడ్డలు ఆరుగురు వున్నారు. కానీ, వాళ్ళకి సెనవరినో నాన్న వున్న రోజుల్లోనే ఈ ఉద్యోగం వచ్చింది'

నొచ్చుకున్నానే తప్ప, మరేమీ మాట్లాడలేక పోయాను. చాలా సేపు మౌనంగా వుండిపోయాను.

నేనొచ్చి అరగంట అవుతూంది. అయినా ఇంకా బాబు రాలేదు. చీకటి పడుతూంది. రూంకు పోయి వంట చేసుకోవాలి. హోటల్ మీల్స్ పడదు. అందుకే 'కానుక'ను విద్యావతికిచ్చాను, బాబు కందించమని

తర్వాత, దూరాన జరిగి వచ్చేశాను.

ఈ మధ్య విద్యావతి గురించి నేను చాలా సమయం కేటాయిస్తున్నాను. ఆ సమయంలో ఆమె గురించే తీవ్రంగా ఆలోచిస్తున్నాను. ఎంత ఘోరంగా వుంది, విద్యావతి స్థితి మొండిగా ఎలా భరించగలుగుతోందో!

'వరుసగా అన్ని పత్రికల్లో వస్తూన్న నా రచనలు, ఈ మధ్య రావడం లేదేమిటంటూ ఉత్తరాలు అచ్చవుతున్నాయి ఆయా పత్రికల్లో.

నిజమే, నా అభిమానులకి నేనెంతగానో దూరమై పోతున్నాను, విద్యావతి గురించి ఆలోచిస్తున్నప్పటి నించి_

చాలా రోజుల తర్వాత ఓ నిర్ణయానికి రాగలిగాను. విద్యావతి బ్రతుకును వెలుగులోకి తేడానికి నిశ్చయించుకున్నాను. కాని, నా ఉద్దేశ్యం ఆమె వద్ద ఎలా ప్రస్తావించాలో అర్థంకాక, కొన్నాళ్ళు సతమతమయ్యాను.

ఓ రోజు, ఏదో మొండి ధైర్యంతో విద్యావతి వద్దకు వెళ్ళాను. ఆ రోజు ఆదివారం, ఆమె ఇంట్లోనే వుంది.

నన్ను చూసి, 'రండి...' అంది.

ఆమె చూపించిన కుర్చీలో కూచున్నాను.

'ఏమిటిలా వచ్చారు?' అడిగింది.

వెంటనే గొంతు పెగల లేదు. ఎందుకో భయం!

'బాబేడి?' నెమ్మదిగా అడిగాను.

'ఆటకు వెళ్ళినట్టుంది'

'బాగుంది' నేనూ నవ్వేశాను.

కొన్ని క్షణాలు మౌనం.

నేనెలా బయటపడాలో అర్థంకాక, 'పని మనిషి అన్నారు. ఏదీ?' అంటూ ఓ చచ్చు ప్రశ్న అడిగాను.

'బజారుకు పంపాను' ముభావంగా చెప్పింది విద్యావతి

మళ్ళీ మౌనం_

'అన్నట్టు మీరు కథలు వ్రాస్తుంటారా?' గబుక్కున అడిగింది విద్యావతి.

'ఊఁ' కొట్టాను.

'నాతో ఎప్పుడూ చెప్పలేదేమిటి?'

'సెల్ఫ్ ఎడ్వర్టైజింగ్ కి నేను దూరంగా వుంటాను'

'మీ కథ ఈ వారం పత్రికలో చూసాను. దానికి రెండో బహుమతి కూడా వచ్చిందిగా. బాగుంది. మీ పరిచయం చాలా క్లుప్తంగా చేసుకున్నారు. మీరు కలం పేరుతో వ్రాస్తుంటారన్న మాట'

'వున్నమాటే' నవ్వేను



విద్యావతి నవ్వింది.

'మీ కథలు చాలా చదివాను. బాగుంటాయి'

'ముఖా స్తుతి'

'ఊహుఁ నిజం'

అంతలోనే పని మనిషి వచ్చింది. కూరగాయల సంచిలో దాన్నందుకుంది విద్యావతి. రెండో గదిలోకి వెళ్ళింది. ఆమె ననుసరించింది పనిమనిషి.


రెండు నిముషాల తర్వాత బయటకు వచ్చింది విద్యావతి.

'నారాక మీకు అసౌకర్యంగా'

నాకడ్డు పడిందామె 'నో...నో...' అంటూ.

ఇక, కాలం వృథా చెయ్యకూడదని, మనసులో మాటను బయటపెట్టాను, ఇంగ్లీషులో–లోపల పనిమనిషి వుందని.

చివుక్కున తలెత్తి నావంక చూసింది విద్యావతి.




ఆమె చూపుల్లో భావం నేను గ్రహించకముందే, ఆమె తల తిప్పేసింది.

చాలా సేపటివరకు ఆమె మాట్లాడలేదు.

మరోసారి నే నడిగాను.

'నా మీద జాలా?' ఎటో చూస్తూ అడిగింది.

'ఎందుకలా అనుకోడం'

'మరి! నాస్థితి మీకు తెలిసీ, అలా అడుగుతూంటే, ఏమనుకోను?'

మూగగా వూరుకున్నాను.

'చూడం, విద్యావతి గారూ! నేను మనస్ఫూర్తిగా అడుగుతున్నాను. మిమ్మల్ని పెళ్ళి చేసుకోడానికి నాకెట్టి అభ్యంతరంలేదు బాబును నా బిడ్డగానే ట్రీట్ చేస్తాను.'

విద్యావతి ఏమీ మాట్లాడలేదు.

మా మధ్య సంభాషణ ఇంగ్లీషులోనే సాగుతూంది.

ఆగి, చెప్పాను. 'మీరు నావాళ్ళ గురించి ఏమైనా ఆలోచిస్తున్నారా? అలావద్దు ఎందుకంటే, నాకంటూ ఎవరూ లేరు. నే నొంటిగాడ్ని ప్రస్తుతం'

విద్యావతి ఎటో చూస్తూ వుండిపోయింది.

ఎంతో మౌనం తర్వాత సన్నగా అంది. 'క్షమించండి...'

విస్తుపోయాను, చాలాసేపు తేరుకోలేక పోయాను

నెమ్మదిగా తేరుకుంటూ, 'ఎందుకు?' అడిగాను.

'ఏమిటి?'

'క్షమించడం'

'నా స్థితి మీకు తెలుసు. తెలిసి కూడా నన్ను పెళ్ళి చేసుకోవాలను కుంటున్నారంటే, నాకు విస్మయంగా వుంది'

'ఎందుకు?' టక్కున అడిగాను.

'చూడండీ! సూటిగా చెప్పేస్తున్నాను మీలో ఏదో లోపం లేందే, నన్నింత స్వచ్ఛందంగా పెళ్ళి చేసుకోడానికి ఎలా ముందుకు రాగలరు, మీరెంత రచయిత అయినప్పటికీ' గబగబా అంది విద్యావతి.

షాక్ –

(సంపూర్ణం)

★